

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ఆఫ్ మారథాన్‌ను విజయవంతం చేయాలి : ఎసిపి సతీష్..

**హుస్నాబాద్,మార్చి8,ప్రభాతవార్త :**
హుస్నాబాద్ పోలీస్,రన్నర్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించనున్న ఆఫ్ మారథాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హుస్నాబాద్ ఎసిపి వాసాల సతీష్,రన్నర్స్ అసోసియోషన్ అధ్యక్షులు ఆకుల వెంకన్నలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ నిర్వహించే మారథాన్ కోసం రిజిస్ట్రేషన్లు పూర్తయ్యాయని,ఈ కార్యక్రమంలో పాల్గొనే రన్నర్లందరికీ నేడు(శనివారం) పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తాలో గల రాజరాజేశ్వర ఫంక్షన్‌హాల్‌లో టీషర్టులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ మరథాన్‌లో పాల్గొనే వారికి మెడల్స్‌తో పాటు ఉదయం అల్పాహారం,త్రాగునీరు అందిస్తామన్నారు.రన్నర్స్ అందరూ సకాలంలో మాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,పోలీస్ కమిషనర్ అనురాధలు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ కె శ్రీనివాస్,ఎస్ఐ తోట మహేష్ రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో శివనామస్మరణతో మార్మోగిన శైవ క్షేత్రాలు

### -ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్న భక్తులు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లాలోని గజ్వేల్, హుస్నాబాద్, సిద్దిపేట డివిజన్లలోని ఆయా గ్రామాల్లోని శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. జిల్లాలోని శివాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేశారు. తెల్లవారు జామునే నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో శివాలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని కోటిలింగేశ్వరాలయం, భారత్‌నగర్, కొత్తబస్టాండ్ ప్రాంతల్లోని శివాలయాలతో పాటు శరభేశ్వరాలయంలో, హుస్నాబాద్ మండలం పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి, నారాయణరావుపేట మండల కేంద్రంలోని బుగ్గరాజేశ్వరా స్వామి, చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సలేంద్రి లోని ఆలయాలకు భక్తులు పెద్ద సంఖ్యలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు కోడెలు కట్టేసి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో నిండి పోయింది. శివాలయాలను రంగు రంగుల విద్యుత్ బల్బులతో అలంకరించారు. శివ భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. కాగా హుస్నాబాద్ మండలం పొట్టపల్లి శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**కోటిలింగాల అలయంలో శివునికి పట్టు వస్త్రాల సమర్పించి అభిషేకం చేసిన మాజీ మ ంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోటిలింగాల అలయంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శివునికి పట్టు వస్త్రాలను సమర్పించి అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ అపరమ శివుని దయతో కాళేశ్వరం నీళ్లతో ఈ ప్రాంతం పాడి పంటలతో వర్థిల్లాలని ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. అయన వెంట బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు. అలాగే నారాయణరావుపేట మండలంలోని మహిమన్విత పుణ్యక్షేత్రం శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామిని తన్నీరు హరీష్‌రావు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కోటిలింగాల దేవాలయంలో స్వామి వారికి పట్టు వస్త్రాలు తీసుకెళ్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

**ప్రత్యేక పూజలు చేసిన మున్సిపల్ చైర్మన్**

సిద్దిపేట పట్టణంలోని కోటిలింగాల దేవాలయంలో స్వామి వారికి మున్సిపల్ చైర్మన్ కడవెర్గు మంజులరాజనర్సు దంపతులు మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా అలయ కమిటీ సభ్యులు,వేద పండితులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.అనంతరం మంజులరాజనర్సు దంపతులు స్వామివారికి వేద పండితుల మధ్య ప్రత్యేక పూజలు,అభిషేకం నిర్వహించి అశీర్వాదం తీసుకున్నారు.స్వామి వారి దీవేనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారు అకాంక్షించారు.

**భక్తులకు పాలు, పండ్లు పంపిణీ చేసిన జిల్లా అర్టీఏ సభ్యులు ఇర్షద్‌హుస్సేన్**

టిఅర్ఎస్ యువజన విభాగం నాయకులు జిల్లా అర్టీఏ సభ్యులు ఇర్షద్ హుస్సేన్ అధ్వర్యంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భారత్‌నగర్ 23వ వార్డులోని శ్రీ యోగలింగేశ్వర స్వామి అలయంలో భక్తులకు పండ్లు, పాలు ఉచితంగా పంపిణీ చేశారు. ప్రతియేటా మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఇర్షద్ హుస్సేన్ దేవాలయం వద్ద భక్తులకు పాలు, పండ్లు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రతియేటా భక్తులకు ఉచితంగా దేవాలయం వద్ద పండ్లు పాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉంటుందన్నారు. భవిష్యత్‌లో ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగిస్తానని తెలిపారు. 5 వేల మంది భక్తులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 23వ వార్డు అధ్యక్షులు యాదగిరి, యూత్ అధ్యక్షులు సల్మాన్, మధు, శేఖర్, పిల్లి శ్రీను, గోపిశెట్టి ప్రకాష్, మంతురి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శివారాత్రి ఉత్సవాలు

**పాపన్నపేట, మార్చి 8, ప్రభాతవార్త:**
మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని శివాలయాలు, ఆలయాలకు ఉపవాస దీక్షలతో చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పాపన్నపేటకు చెందిన భట్టు నాగరాజు మనవడిని పరమశివుడి రూపంలో అ లంకరించారు. చిన్నారిని చూసి పరమశి వుడే ఇక్కడికి వచ్చినట్లు తలంచారు.



శివుడి వేషాదారణలో చిన్నారి దృశ్యం

## ఉపవాస దీక్షలు పట్టిన భక్తులు

**కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త**
కొండపాక, కుకునూరుపల్లి మండలాల్లోని దేవాలయాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని కొండపాక రుద్రేశ్వరాలయంలో, దుద్దెడ శంభు దేవాలయంలో, సర్సినగండ్ల శివాలయంలో, మర్పడ్గ సంతాన మల్లికార్జున స్వామి దేవాలయంలో, కుకునూరుపల్లి ఉమామహేశ్వరా అలయంలో, లకుడారం హనుమన్ దేవాలయంలో, మంగోల్ హనుమన్ దేవాలయంలో, మండలంలోని అన్ని గ్రామాల్లోని దేవాలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉపవాసం మహాశివరాత్రి సందర్భంగా శివునికి ఉపవాసం ఉండే కొంత మంది భక్తులు ఎలాంటి అహార పదర్థాలు తీసుకొకుండా శుక్రవారం ఉదయం నుండి ఉపవాసం చేస్తు రాత్రి నిద్రపోకుండా ద్యాగరం నిర్వహించారు. శివాలయాలతో పాటు అన్ని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వృద్దులు, చిన్నలు పెద్దలు, మహిళలు, పురుషులు అందరు అనందంగా పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

## చిన్నశంకరంపేటలో కేంద్ర బలగాల కవాతు



చిన్నశంకరంపేటలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

**చిన్నశంకరంపేట,మార్చి 8,ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా, ప్రజలకు భరోసా కల్పించేందుకు చిన్నశంకరంపేట పట్టణంలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. ఎస్ఐ నారాయణ మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతవరణంలో వినియోగించుకునేలా ఆత్మస్థైర్యాన్ని కల్పించేందుకు కేంద్ర బలగాలతో ఈ కవాతును నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పోలిసు సిబ్బంది పాల్గొన్నారు.

## మోటార్లను రిపేరు చేయించుకునేందుకు వచ్చిన రైతులను పలకరించిన హరీష్‌రావు



రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, మార్చి 8, ప్రభాతవార్త:**
నారాయణరావుపేట మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు కాలిపోయిన మోటార్లను రిపేరు చేయించుకోవడానికి బోరు మోటార్ వైండింగ్ షాప్‌కి వచ్చిన రైతులను పలకరించారు. రైతుల కరెంటు, సాగునీటి కష్టాలు విని అవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో మోటార్లు కాలిపోతున్నాయనిలో ఓల్టేజి సమస్యల తీవ్రంగా ఉందని కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని రైతులు వివరించారు. మోటార్ల రిపేరుకు రూ.15 వేలు ఖర్చు అవుతున్నాయని నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని రైతులకు హరీష్‌రావుకు వివరించారు.

## 2వ రోజు ఘనంగా పూజలందుకున్న రుద్రేశ్వరుడు



రుద్రేశ్వరాలయంలో శివ లింగానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త**
కొండపాక గ్రామంలోని రుద్రేశ్వరాలయంలో మహాశిరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 7 నుండి వార్షిక బ్రహోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రెండవ రోజు ఉదయం 6 గంటల నుండి రుద్రేశ్వరుడికి సంతత ధార మహాభిషేకం, రుద్రహవనం, సాయంత్రం సహస్రలింగార్చన, సహస్ర ధీపాలంకరణ,అర్థరాత్రి లింగోద్భవ కాలంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణోత్సవం నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలు నమ్మవొద్దు...

### -సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -ఎస్ఐ భువనేశ్వర్

**మిరుదొడ్డి, మార్చి 8, ప్రభాతవార్త :**
మూఢ నమ్మకాలు అసలే నమ్మవొద్దని భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్ అన్నారు. భూంపల్లి పోలీసు స్టేషన్ పరిధిలోని మోతె గ్రామంలో సీపీ డా॥అనురాధ ఆదేశాల మేరకు కనువిప్పు కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, హెల్మెట్ వినియోగం, మూఢనమ్మకాలు, మంత్రాలు, తంత్రాలు, సామాజిక రుక్మతలపై ఎల్ఈడీ స్క్రీన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రాలు చేతబడులంటూ నయం చేస్తామని చెప్పుకునే వారి మాటలు నమ్మిమోసపొవద్దన్నారు. చిన్న చిన్న తగాదాలతో జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాలలో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా సీపీ కార్యాలయం కంట్రోల్ రూం నంబరు 8712667100కు సమాచారం అందించాలన్నారు.సాంస్కృతిక సారధి సభ్యులు రవి, రవీందర్, ఎల్లయ్య,తిరుమల్లయ్య, రవీందర్, భార్గవిలు పాటల, నాటక రూపంలో ప్రజలను చైతన్యం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్,ఎంపిపి బాల్‌రెడ్డి, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాలక్ష్మి పథకంతో కళకళలాడుతున్న ఆర్టీసీ బస్సులు

### -నష్టం లేకుండా ఆర్టీసీని ముందుకు తీసుకెళ్తున్నాం
### -హుస్నాబాద్ బస్టాండ్ ఆధునీకరణ ప్రారంభోత్సవంలో మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్,మార్చి8,ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సులు,బస్టాండులు కళకళలాడుతున్నాయని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హుస్నాబాద్ బస్టాండ్ 2కోట్ల వ్యయంతో చేపడుతున్న ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీకి అనుగునంగా హుస్నాబాద్ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రారంభించిన మహాలక్ష్మి పథకం ద్వార ఇప్పటి వరకు రాష్ట్రంలో 24కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని,ఆర్టీసీ ఆక్యూపెన్సి 100శాతం పెరిగి బస్టాండులు,బస్సులు మహిళలతో కళకళలాడడం సంతోషంగా ఉందన్నారు.మహిళా ఉచిత ప్రయాణం కొరకు ప్రతీ నెల ప్రభుత్వం 350కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆర్టీసీకి చోల్లిసుందన్నారు.ఆర్టీసీ కుటుంబ సభ్యుల దీర్ఘకాలిక సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని,వారికి ఉన్న బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీలతో మాట్లాడి త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చేలోపే ఆర్టీసీకి ప్రకటించిన పేమెంట్స్ ప్రారంభమైతాయన్నారు. హుస్నాబాద్ బస్‌డిపో నుండి ఇతర డిపోలకు తరలివెళ్లిన బస్సులను తిరిగి హుస్నాబాద్‌కు తెప్పిస్తానని చెప్పారు.కొద్ది రోజుల్లోనే హుస్నాబాద్ డిపోకు నూతన బస్సులు రాబోతున్నాయని,వాటికి సంబందించిన ఉద్యోగ నియామకాలు కూడా జరుగుతున్నాయన్నారు.హుస్నాబాద్ ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా గెలిసి మంత్రిని అయ్యానని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,ఆర్టీసీ ఈడి వినోద్‌కుమార్,ఆర్ఎమ్ సుచరిత,సిఈ బూపతిరెడ్డి,హుస్నాబాద్ డిఎం వెంకటేశ్వర్లు,టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్,సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు,అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కోహెడ అధ్యక్షులు మంద ధర్మయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెన్న రాజు,బురుగు కిష్టస్వామి పాటు మున్సిపల్ కౌన్సిలర్లు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**-స్వామి వారిని దర్శించుకోవడం నా అదృష్టం...**
**-రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్...**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం తరునన స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయానికి వచ్చిన మంత్రికి అర్చకులు పూర్ణకుంబంతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శివుని దయవల్ల నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్రంలోని ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిచాలని ఆకాంక్షించారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో దాదాపు 70శివాలయాలు ఉన్నాయని మంత్రిగా అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పొట్లపల్లి స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారిని ప్రతీ సంవత్సరం దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు.అంతకు ముందే అక్కన్నపేట మండలంలోని కేశవాపూర్ గ్రామంలోని శివాలయంతో పాటు హుస్నాబాద్ పట్టణంలోని సిద్దేశ్వర ఆలయం,మరకత లింగేశ్వర ఆలయాలను మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవొ కిషన్ రావు,హుస్నాబాద్ తహశీల్దార్ రవిందర్‌రెడ్డి,టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి,సింగిల్‌విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య,డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు బంక చందు, సీనియర్ నాయకులు వెన్న రాజు,బురుగు కిష్టస్వామి,పొట్లపల్లి కాంగ్రెస్ నాయకులు రవిందర్‌రెడ్డి, మార్క అనిల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మంత్రి పొన్నం

## మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### -తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎల్లం, లక్ష్మణ్

**మెదక్ మున్సిపాలిటీ, మార్చి8 ప్రభాతవార్త:**
మాజీ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణ్‌లు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని తపస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్యోగ, ఉపాధ్యాయులను అవమానించే విధంగా రైతుబంధు ఆపి ఉద్యోగులకు జీతాలు ఇస్తారా అనడం సరైంది కాదని, ఆయన వ్యాఖ్యలను తపస్ మెదక్ జిల్లా పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రైతులను ఉద్యోగులపైకి రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సరికాదని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మొదటి తారీకు జీతాలు ఇస్తే మీకున్న అభ్యంతరం ఏంటని వారు ప్రశ్నించారు. రైతుబంధు ఆపమని ఉద్యోగ, ఉపాధ్యాయులు చెప్పారా, తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన ఉద్యోగ, ఉపాధ్యాయులను అవమానించడం సరికాదని, మీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఉద్యోగ, ఉపాధ్యాయులకు 15వ తేదీ వరకు జీతాలు ఇవ్వకుండా బ్యాంకుల చెక్‌బౌన్స్ అయి, రుణాలు ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరించాయని, ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు తీసివేసి మహిళా ఉద్యోగులతో బాత్‌రూంలు కడిగించింది మీరు కాదా అని ప్రశ్నించారు. కులానికో గురుకుల పాఠశాల ప్రారంభించి కులాల మధ్య చిచ్చు పెట్టింది మీరు కాదా, మీ ప్రభుత్వ కాలంలో దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ఎమ్మెల్యేల జీతాలు పెంచుకుంటే మేము అడిగామా అని వారు అన్నారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల కక్షసాధింపు ధోరణితో ఉండేదని, అందులో భాగంగానే పీఆర్సీలో ఏడున్న శాతం ఫిట్‌మెంట్, ఐదు శాతం మధ్యంతర భృతి ఇచ్చి తీవ్రంగా అవమానించిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ నాయకులు మాధవరెడ్డి, నర్సింలు, మార్గం రాజు, శ్రీకాంత్‌రెడ్డి, సిద్ధు, నరేందర్, మధుమోహన్, అనిల్, కృష్ణమూర్తి, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ బీబీ పాటిల్

### -కొవ్వోల్‌లో ప్రత్యేక పూజలు



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ బీబీ పాటిల్

**పెద్దశంకరంపేట, మార్చి8 ప్రభాతవార్త:**
మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పెద్దశంకరంపేట మండల పరిధిలోని కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో శుక్రవారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్చరణల మధ్య శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో బీజేపీ సీనియర్ నాయకులు పైడి ఎల్లారెడ్డి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత నీటి శుద్ధి వాటర్ ప్లాంట్‌ను ఎంపీ బీబీ పాటిల్ ప్రారంభించారు. ఇలాంటి సేవ కార్యనరకమాలు చేపట్టడం ఎంతో అభినందనీయమని అన్నారు. అనంతరం మండల పరిధిలోని మూసాపేట గ్రామంలో దాదాపు మూడు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న వాటర్ ప్లాంట్‌కు బీజేపీ సీనియర్ నాయకులు పైడి ఎల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, నారాయణఖేడ్ పట్టణ బీజేపీ అధ్యక్షులు పత్రి రామకృష్ణ, మండల బీజేపీ నాయకులు శ్రావణ్‌కుమార్, సంగమేశ్వర్, మంగళ కృష్ణ, బుగుడాల కృష్ణ, ఆలయ కమిటీ బాధ్యులు పద్మ బాపురావు, సీతారామారావు దేశ్‌పాండే, గాండ్ల సంగమేశ్వర్, సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మొదలైన కరెంటు కష్టాలు

### -వంటేరు ప్రతాప్‌రెడ్డి

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):**
కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు కరెంటు కష్టాలు మొదలయ్యాయని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా మర్పడ్గ నుండి తుక్కాపూర్ దారిలో రైతులు పాడైన ట్రాన్స్‌ఫార్మర్‌ను మరమ్మతుకు తీసుకెళ్తుండగా అటుగా వెళ్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి వారిని నిలిపి ఏమైందని రైతులను అడుగగా కరెంటు సరిగా ఉంటలేదని, కరెంటు వచ్చిపోయే సరికి ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయిందని, మరమ్మతు చేయించడానికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రెప్పపాటు కూడా కరెంటు పోలేదని, ఎక్కడ చూసినా పంటలు పచ్చగా ఉండేవని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోపే రైతులు ఇలాంటి కష్టాలు పడడం ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటుపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.



రైతులతో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

# శివనామ స్మరణలో మహానగరం





ఎమ్మెల్యే మాధవరంను సన్మానిస్తున్న సభ్యులు, బోయిన్‌పల్లి శివాలయంలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్, రెజిమెంటల్ బజార్ సంతోషి మాత ఆలయంలో పూజలు చేస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక తదితరులు





ఆలయంలో శివనామ స్మరణ చేస్తున్న బండి రమేష్, శిలింగానికి అభిషేకం చేస్తున్న మేయర్ దంపతులు, శివయ్య సేవలో డిప్యూటి మేయర్





ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కె.పి. విశాల్‌గౌడ్, శివరాత్రి మహోత్సవాలలో పాల్గొన్న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి.బిజెపి నాయకులు

### భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**ఖైరతాబాద్..** 'మహాశివరాత్రి పండుగను పురస్కరించుకుని స్థానికంగా ఉన్నటువంటి దేవాలయాలు భక్తులతో కిటకిట లాడాయి. శుక్రవారం తెల్లవారు జాము నుండే ఉపవాస దీక్షలో ఉన్నటువంటి భక్తులు స్థానికంగా ఉన్నటువంటి దేవాలయాలలో బారులు తీరారు. ఈ మేరకు దేవాల యాల నిర్వాహకులు కూడా వచ్చిన భక్తులకు తీర్థప్ర సాదా లు అందించారు. బస్తీల, కాలనీలలో ఉన్నటువంటి ఆల యాలు ఈ విధంగా భక్తులతో ఒక్కసారిగా కిటకిటలా డా యి. భక్తులు కుటుంబసమేతంగా వచ్చి పసుపు, కుంకు మ, పువ్వులతో అర్చనలు చేయించుకుని తమ కుటుం బాలు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుణ్ని వేడుకున్నారు.

### కూకట్‌పల్లి సర్కిల్లో పూజలు చేసిన ఎమ్మెల్యే మాధవరం

**కెపిహెచ్‌బి కాలనీ..** కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మహాశివరాత్రి పర్వదిన శుభసందర్భంగా పలు దేవాలయాల్లో ప్రత్యే ్యక పూజలు నిర్వహించారు. కూకట్‌పల్లి కెపిహెచ్‌బి కాలనీ మూసాపేట్ ఆల్విన్ కాలనీ డివిజన్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ ఫేస్2లో ఉన్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాల యాన్ని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శివరాజ్‌గౌడ్, ఐలయ్యగౌడ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

### కూకట్‌పల్లిలో మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

**కెపిహెచ్‌బి కాలనీ..** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్క రించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గం కూకట్‌పల్లిలోని పాత శివాలయం, ఏవిబిపురం, మూసాపేట నియోజక వర్గంలోని వివిధ శివాలయాలలో కూకట్‌పల్లి నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో కుంకుమార్చన, అభిషేకం, అర్చనలు తదితర కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరికి మహా శివరాత్రి శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజలందరూ భోళాశంకరుడి దయవలన సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి సతీష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్, మేకల రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### బోయిన్‌పల్లిలో ఘనంగా మహా శివరాత్రి వేడుకలు

**కంటోన్మెంట్..** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకొని శుక్రవారం బోయిన్‌పల్లి సీతారామ్ పూర్ ధర్డీ బస్తీ పరిసర ప్రాంతాల్లోని శివాలయాలను కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపప్రతాప్ పాల్గొని ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శివుడిని దర్శించుకొని ప్రత్యే క పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యులు పాండు యాదవ్, జంపన విద్యావతి, నాయకులు శంకరయ్య గౌడ్, సుధాకర్, రాయల కిషన్, కుమార్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

### పరమేశ్వరుడిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయి : కొంతం దీపిక

పరమేశ్వరుడి అనుగ్రహం అందరిపై ఉండాలని ఆ స్వామి వారిని వేడుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. మహా శివరాత్రిని పురస్కరించుకొని రెజిమెంటల్ బజార్ లోని శ్రీ కాశి విశ్వనాథ స్వామి, సంతోష్‌మాత దేవాలయంలో నిర్వహించిన వేడుకలకు అమె ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ మహేందర్ గౌడ్, చైర్మన్ అజయ్ కుమార్, ధర్మకర్తలు రాంమోహన్‌లు పాల్గొన్నారు.

**నిజాంపేట్..** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మేయర్ కోలన్ నీలా గోపాల్‌రెడ్డి నిజాంపేట్ మంజీర వాటర్ ట్యాంక్ దగ్గర సాయిబాబా ఆలయం నందు నూతనంగా ఏర్పాటు చేయబడిన శివాలయంలో ఆలయ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన మహాశివరాత్రి మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని శివ లింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు సబిత జలంధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### శివరాత్రి వేడుకల్లో పాల్గొన్న డిప్యూటి మేయర్

**నిజాంపేట్..** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా డిప్యూటి మేయర్ ధనరాజ్ యాదవ్ నిజాంపేట్ 30వ డివిజన్ మంజీర వాటర్ ట్యాంక్ దగ్గర సాయిబాబా ఆల యం ఏర్పాటు చేసిన శివాలయంలో కోలన్ సురేందర్‌రెడ్డి వ్యవస్థాపకులు, ఆలయ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన మహాశివరాత్రి మహోత్సవ వేడుకల్లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొని శివయ్యకు ప్రత్యేక అభిషేకం, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కోలన్ రాజశేఖ ర్‌రెడ్డి, కోలన్ చంద్రశేఖర్‌రెడ్డి, రామ్‌గౌడ్ పాల్గొన్నారు.

**పేట్ బషీరాబాద్..** మహాశివరాత్రి పర్వదినాన్ని పుర స్కరించుకుని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు శివాలయాలలో శుక్రవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని ఆ నీలకంఠుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ నిరాకారుడు, నీలకంఠుడు అయిన ఆ పరమశివుని కొలవడం ద్వారా మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా కోరిన కోరికలు నెరవేరుతాయన్నారు.

**అంగడిపేటలో..** 132 జీడిమెట్ల డివిజన్ అంగడిపేటలోని శివాలయంలో నిర్వహించిన మహాశివరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే కెపి వివేకానంద పాల్గొని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంట సిద్ధిరాములు, జైపాల్‌గౌడ్, అనిల్‌గౌడ్, వినీత్, దీక్షితులు పంతులు, సమ్మయ్యనేత, నరేందర్‌రెడ్డి, జగద్గిరిగుట్ట శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ వేణుయాదవ్, పుప్పాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

**పేట్ బషీరాబాద్..** మహాశివరాత్రి సందర్భంగా కుత్బు ల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు శివాలయాలలో నిర్వహించిన పూజా కార్యక్రమాలకు, ఆలయ కమిటీల వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువనేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి విశాల్‌గౌడ్ విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉల్పి వెంకటేష్, జిల్లా రమేశ్వర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు విజయ్ కుమార్ జోషి, ప్రవీణ్ కుమార్ జోషి, శ్రీనివాసచార్యులు పాల్గొన్నారు.

### మహాశివునికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

**పేట్ బషీరాబాద్..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్‌లోని రైతు బజార్ వద్ద గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో కొలువై ఉన్న భోలా శంకరుడికి శుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని మాజీ ఎమ్మెల్యే, బీజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ తమ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని, ఆ మహాశివుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన సోదరుడు కూన జై కుమార్‌గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

### శివాలయాలకు పోటెత్తిన భక్తులు

**అల్వాల్..** మహా శివరాత్రిని పురస్కరించుకుని భక్తులు ఆల యాలకు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే నీలకంఠుడి దర్శనం కోసం బారులు తీరారు. దేవుని అల్వాల్‌లోని శ్రీ ఉమా చంద్రమౌళీశ్వరాలయంలో రాజకీ య ప్రముఖులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పూజా కార్యక్ర కమాలులో పాలు పంచుకున్నారు. వెస్ట్ వెంకటాపురం, సుభాష్‌నగర్, మచ్చబొల్లారం ప్రాంతాలులో కొలువుతీరి ఉన్న ఆలయాలు శివనామ స్మరణలుతో మారుమోగాయి.

### రాజేంద్రనగర్‌లో వైభవంగా శివరాత్రి మహోత్సవాలు

**మైలార్‌దేవ్‌పల్లి..** రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో శుక్రవారం శ్రీ శివరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. శివరాత్రి సందర్భంగా దేవాలయాల కమిటి ప్రతినిధులు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు.కాగా అత్తాపూర్,కిస్మత్‌పూర్ ప్రాం తాలలో జరిగిన శ్రీ శివరాత్రి మహోత్సవాలలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోక ల శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొని శ్రీ పరమ శివునికి ప్రత్యేక పూజలు జరిపారు.

### లక్ష్మీగణపతి దేవాలయంలో భక్తిశ్రద్దలతో మహాశివరాత్రి

**చిక్కడపల్లి..** ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో శ్రీ లక్ష్మీగణపతి దేవాల యంలో మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను శుక్రవారం నిర్వహించారు. ఆలయం ఈవో లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరా బాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, చిక్కడపల్లి పోలీసుస్టేషన్ ఇన్స్పెక్టర్ సీతయ్య, గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్, బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయిం ట్ కన్వీనర్ ఎ.వినయకుమార్, ఆలయం మాజీ చైర్మన్ ముచ్చకుర్తి ప్రభాకర్ హాజరై పూజలు నిర్వహించారు.

### కీసర రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న డిప్యూటీ మేయర్

**తార్నాక..** మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్క రించుకొని కీసర గుట్టలోని ప్రముఖ శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయాన్ని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి దర్శించుకొని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి రోజు శివుడి ఆరధ నకు అత్యున్నతమైన రోజు అని దేవదేవుడి ఆశీర్వాదం అందరిపై ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు వారుచెప్పారు.



పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



కీసర గుట్ట రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి



అభిషేకం చేస్తున్న కార్పొరేటర్ పన్నాల



మహాశివరాత్రి సందర్భంగా శివాలయంలో అభిషేకం చేస్తున్న సేనా అధ్యక్షులు ఎన్ఆర్.లక్ష్మన్‌రావు గుప్త

### మల్లాపూర్‌లోని నందీశ్వరాలయంలో శివుడికి అభిషేకం చేసిన కార్పొరేటర్ పన్నాల

**నాచారం..** మహాశివరాత్రి పర్వదినోత్స వాన్ని పురస్కరిం చుకొని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మల్లాపూర్‌లోని నందీశ్వరాలయంలో శివుడికి అభిషేకం చేశారు. స్వామి అనుగ్రహంతో ప్రజలందరు సుఖసం తోషాలతో ఉండాలని భవగవంతుడిని ప్రార్థించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గడ్డమీది శ్రీహరి గౌడ్, పిఆర్.నాగరాజు, తోట న వీన్ గౌడ్, కె.రాజేష్, రాములు తధితరులు పాల్గొన్నారు.

**బేగంబజార్..** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని నగరంలోని పలు శివాలయాలల్లో భక్తులు తెల్ల వారు జామునుంచే బారులు తీర్చి ఆలయాలల్లో శివలిం గాలకు అభిషేకాలు చేశారు.నాంపల్లి పబ్లిక్ గార్డెన్ లోని శివాలయంలో శివలింగానికి రుద్రాభిషేకం, పాలాభిషేకం తదితర పూజలను తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ప్రతినిధులు వై.శ్రీనివాస్, మంజుల,కిరణ్,అస్మిత్,నీలేష్,దిక్షాత,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.కాగా చారిత్రాత్మ కమైన పురానాపూల్ శివాలయంలో తెల్లవారు జాము నుంచే భక్తులు తరలి వచ్చి అభిషేకాలు చేశారు.

### ఆధ్యాత్మిక చింతనతోనే మానస ప్రశాంతత లభిస్తుంది: మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్

**చిక్కడపల్లి..** ఆధ్యాత్మిక చింతనతోనే మానస ప్రశాంతత లభిస్తుందని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం మహా శివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకుని వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలోని శివాలయం వద్ద యోచన స్వచ్ఛంద సంస్థ అధినేత జానకీ సుధాకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు పండ్లను అందించారు.

## అన్నిరంగాల్లో మహిళలు రాణించాలి

### సిఎస్ డాక్టర్ వరలక్ష్మి నరాల

సైఫాబాద్, మార్చి 8 ప్రభాతవార్త : అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించకుని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా(ఐసిఎస్) హైదరాబాద్ చాప్టర్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా డాక్టర్ వరలక్ష్మి నరాల పాల్గొని మహిళా సాధికారతపై ప్రసంగించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి నరాల మాట్లాడుతూ, మహిళలు ఇంటికే పరిమితం కాకుండా అన్నిరంగాల్లో మహిళలు రాణించాలన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీ ఆఫ్ ఇండియా మెంబర్ అయిన నన్ను ఇటీవలే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు కన్సల్టెటివ్ కమిటీకి సభ్యురాలిగా నియమించిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ వేడుకల్లో తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొ. విజ్జు లత, ఐసిఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ లక్ష్మీనారాయణగుప్త, మెంబర్స్ వెంకటరమణ, మహదేవ్ లలితాదేవి, శిల్పాబంగ్‌తో సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికశోభతో సంగమేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

నాంపల్లి, మార్చి 8 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మా దాయశాఖ వారి నిర్వహణలోని గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న మహామాన్విత శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాలు ఆధ్యాత్మికశోభతో అంగరంగ వైభవంగా జరిగాయి.6న ఆలయ న ం ( వ దా య ా న ి సా ర ం కన్నులపండువగా ప్రారంభమైన మహాశివ రాత్రి, పంచదశ వార్షిక



బ్రహ్మోత్సవాలు గణపతిపూజ, పుణ్యా హవా చనం, ఋత్విగ్వరణం, అంకురారోపణ, అఖండ దీపారాధన, వాస్తుపూజ, వాస్తుహోమం, ధ్వజపటాధివాసం అనంతరం యాగశాల ప్రవేశం, సోమ కుంభ స్థాపన, అగ్నిప్రతిష్ట, గణపతిహోమం, మూలమం త్ర, మూర్తి మంత్ర హోమములు, ధ్వజాధిహోమం, ధ్వజారోహణం, భేరి పూజ, తాడ నం, నిత్య హోమం, పూర్ణాహుతి, బలిహరణం, నివేదన ఇత్యాధి కార్యక్ర మాలను వేదపండితులు, అర్చకస్వాములు మంత్రోచ్ఛారణలతో దివ్యంగా జరుపబడ్డాయి.

## ఘనంగా మహాశివరాత్రి పర్వదినం

కుత్బుల్లాపూర్, మార్చి 8 ప్రభాతవార్త : మహా శివరాత్రి పర్వదినం కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్లలో అత్యంత భక్తిశ్రద్దలతో భక్తజన సందోహం మధ్య కోలాహాంలో నిర్వహించారు. ఆయా శివాలయాలకు భక్తులు ఉదయం ఐదు గంటలనుండే దర్శనానికి ప్రారంభమయ్యారు. చింతల్ డివిజన్ రంగానగర్‌లోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి వేడుకల సందర్భంగా ఉదయం నుండే భక్తులసందడి నెలకొంది. రంగానగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు బండారు వరప్రసాద్‌గుప్తా దంపతుల ఆధ్వర్యంలో అభిషేకాలు ప్రారంభిం చారు. నిర్వాహకులు బండరు వరప్రసాద్‌గుప్తా, ఆలయ కమిటీ ప్రతినిధులు ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్‌రావు, సత్యనారాయణ, సతీష్, పద్మజారెడ్డి, శాంత, అనంతరావు, రామకృష్ణ, ఎల్లప్ప, సదానంద్, సరోజల ఆధ్వర్యంలో ఉత్సవ ఏర్పాట్లను ఘనగా నిర్వహించి భక్తులకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు. శుక్ర వారం రాత్రి స్వామివారికళ్యా ణం భక్తజనసందోహం మధ్య నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.



చింతల్ రంగానగర్ లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో అభిషేకం చేస్తున్న బండారు వరప్రసాద్ గుప్తా దంపతులు

**మానిఖ్యనగర్‌లోని కాశీ విశ్వేశ్వరాలయంలో..** కుత్బుల్లాపూర్ డివిజన్ మానిఖ్యనగర్‌లోని కాశీ విశ్వేశ్వరాలయంలో నిర్వహిం చిన శివరాత్రి ఉత్సవాలకు స్థానిక మాజీకార్పొరేటర్ కె.ఎం. గౌరీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలకు కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, బోలోజు కిశోర్‌చారి, సంక్షేమ సంఘ నాయకులు మహేష్, ఖలీల్, రమేశ్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

## గండిపేట మండలంలో వైభవంగా శివరాత్రి వేడుకలు




నార్సింగిలో శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు, బండ్లగూడలో శివలింగానికి పూజలు

నార్సింగి, మార్చి 8 ప్రభాతవార్త : గండిపేట మండంలో హిందువులు అత్యంత భక్తి,శ్రద్దల మధ్యన జరుపుకునే "శివరాత్రి" వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని బండ్లగూడ జాగిర్ కార్పోరేషన్, నార్సింగి, మణికొండ మున్సిపాలిటీల పరిధుల్లో ఉన్న శివాలయాలన్నీ వేలాది మంది భక్తజనులతో కిటకిటలాడాయి. ఉదయం ఐదు గంటల నుంచి రాత్రి 9.గంటల వరకు భక్తులు శివలింగాలకు జల, పాల, పళ్ల,ఆకుల అభిషేకాలు చేసేందుకు ఎగబడ్డారు. వేద పం డితుల మంత్రోచ్చరణల మధ్య సాంప్రదాయ బద్దంగా పూ జారులు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల నిర్వాహకులు భక్తుల తాకిడిని ముందుగానే అంచన వేసి భారీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలు చేసిన భక్తజ నమంతా సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో ఆలయాల వద్దకు వచ్చి పళ్లు తిని, ఇతరులకు పంచిపెట్టి ఆనందపరవశుల య్యారు. కిస్మత్‌పూర్‌లోని శ్రీకృష్ణ ఆలయం, బండ్లగూడలోని కాళీమందిర్, హైదర్షాకోట్‌లోని విజయగణపతి ఆలయం, గంధంగూడలోని జ్ఞాన వేంకటేశ్వరాలయం, మణికొండ, పుప్పా లగూడలోని శివాలయాలు, ఖానాపూర్ రాజన్న గుట్టల వద్ద పెద్ద ఎత్తున భక్తజనులు పూజలు నిర్వహించారు. బండ్లగూడ కార్పోరేషన్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి, కార్పోరేటర్లు చంద్రశేఖర్, పద్మావతి పాండు, సంతోషి రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, పద్మావతి పాపయ్య యాదవ్, సాగర్‌గౌడ్, శ్రీలత సురేష్‌గౌడ్, లతా ప్రేమ్‌గౌడ్ శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిపి తలారి మల్లేష్ ముదిరాజ్, సీనియర్ నేత గొల్ల స్వరూప నాగేష్ యాదవ్, కౌన్సిలర్లు జి.శివారెడ్డి, పత్తి శ్రీకాంత్, విజిత ప్రశాంత్ యాదవ్, ఉషా రాణి, కిరణ్, అమరేందర్‌రెడ్డి, యాదమ్మ తదితరులు, మణికొండలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు తదితరులు శివరాత్రి వేడుకల్లో పాల్గొని తరించారు.



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి పారిశుధ్య పనుల కార్మికులను శాలువ కప్పి సన్మానిస్తున్న తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్

## ఘాన్సీబజార్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

చార్మినార్, మార్చి 8, ప్రభాతవార్త: తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ ఆధ్వర్యంలో శుక్రవారం పాతబస్తీ ఘాన్సీ బజార్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్స వం ఘనంగా జరిగింది.పాతబస్తీ కులీకుతుబ్ షా స్టేడియం రహదారి వద్ద పాతబస్తీలో పని చేస్తున్న జిహెచ్ఎంసి పారిశుధ్య పనుల కార్మికులను తెలంగాణ బెంగాలీ సమితి అధ్యక్షులు దీపాంకర్ పాల్ శాలువ కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం ఎంతగానో కృషి చేసిందని తెలిపారు.కార్యక్రమంలో పలువురు తెలంగాణ బెంగాలీ సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

### బహిరంగ సభను విజయవంతం చేయండి

### టిపిసిసి అధికార ప్రతినిధి డా.స్వతం శ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, మార్చి 8, ప్రభాతవార్త : మేడ్చల్‌లోని కండ్లకోయలో శనివారం సాయం త్రం 4 గంటలకు జరగనున్న మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థాయి బహిరంగ సభకు కూకట్‌పల్లి నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని టిపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు. ఐటిపార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నందున కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.


## రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పూలతో అభిషేకం

బేగంపేట మార్చి 8,ప్రభా తవార్త: మహాశివరా త్రి పర్వ దినోత్స వాన్ని పురస్కరిం చుకొని బేగంపేట డివిజన్ పరిధి లోని శివాలయాలు ప్రత్యే కంగా ముస్తాబయ్యాయి. దేవాలయాలను వివిధ రకాలైన పూలతో అందంగా అలంకరించారు.ప్రత్యేక కార్యక్రమాలతో ఆలయాల్లో జాగరణ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసారు.ఉదయం నుంచి శివాలయాలకు భక్తు



లు పెద్ద సంఖ్యలో పోటెత్తారు.బేగంపేట డివిజన్ ప్రకాశం నగర్ లోని శ్రీరామ లింగేశ్వర దేవస్థానంలో అభిషేకం, ఏకాదశ రుద్రాభిషేకం, లింగోద్భవ పూజలు,శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా సాగింది. ఈ కార్యక్రమం ఆలయ ఈఓ విఠలయ్య ఆధ్వర్యంలో అర్చకులు మఠం సదాశివుడు నిర్వహించారు.దాతల సహకారంతో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేసారు.పటిష్టమైన ఏర్పాట్లు చేసారు.భక్తులకు తీర్థ, ప్రసాదాల వితరణ జరిగింది.స్వామిని వివిధ రకాలైన పుష్పాల తో పూజించారు. శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈ ఓ విఠలయ్య తెలియజేసారు.అలాగే ఎస్పీరోడ్డు లోని వీరహనుమాన్ ఆలయం, శ్రీఉమా ముక్తేశ్వర స్వామి, సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలోని మహాకాళేశ్వరుని పెద్ద సంఖ్యలో భక్తులు దర్శిం చుకుని పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులకు తీర్థ,ప్రసాదాల వితరణ చేసారు.

## యూపీహెచ్‌సీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



అడ్డగుట్ట, మార్చి 8 ప్రభాతవార్త: అడ్డగుట్ట యూపీహెచ్‌సీలో అంతర్జా తీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. కార్యాక్రమంలో భాగం గా ఆరోగ్య మహిళ గురించి మహిళలకు అవగాహన కల్పించారు. అడ్డగుట్ట యూహెచ్‌పీ మెడికల్ ఆఫీసర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నా ఈ కార్యక్ర మంలో 38 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న సిస్టర్‌ని ఘనంగా సన్మానించారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన


పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

**చేర్యాల,మార్చి 8, ప్రభాతవార్త**
చేర్యాల, మద్దూరు మండలాల్లో పలు అభివృద్ధి పనులకు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. చేర్యాల మండలం ఆకునూరు, కొత్తదొమ్మాట, కడవేర్గు, రాంపూర్, వేచరేణి, మద్దూరు మండలం నర్సాయపల్లి గ్రామాల్లో ఎస్‌డిఎఫ్, ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఈ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో కొమురవెల్లి ఆలయకమిటి ఛైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి, పార్టీ నాయకులు కొమ్మురవి, మంచాల చిరంజీవులు, బానుక శివరాజ్, మహదేవుని శ్రీనివాస్, రంగు శంకర్, ఆడెపు నరేందర్, ముస్త్యాల యాదగిరి, కామిడి జీవన్‌రెడ్డి, సనాధి భాస్కర్, అంబాల శ్రీనివాస్, ముస్త్యాల దామోదర్, వెలుగల రఘువీర్ తాళ్ళపల్లి రమేష్, దాసరి శ్రీకాంత్, తాళ్ళపల్లి వెంకటేశ్‌గౌడ్, బుడిగే రమేష్, కాటం శ్రీనివాస్, భూమని బాలరాజు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

### జర్నలిస్టును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి

**చేర్యాల,మార్చి 8, ప్రభాతవార్త**
చేర్యాల మండలం ఆకునూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు అనుముల నర్సిరెడ్డిని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి శుక్రవారం నర్సిరెడ్డి నివాసంలో పరామర్శించారు. సుమారు నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొమ్మూరి వెంట కొమ్మురవి, చిరంజీవులు, మహదేవుని శ్రీనివాస్ ఉన్నారు.

### మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం

**చేర్యాల,మార్చి 8, ప్రభాతవార్త**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘ (ఐద్వా) పట్టణ కార్యదర్శి ఇప్పకాయల శోభ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో శోభ పాల్గొని మాట్లాడుతూ సమాజంలో సమానత్వానికి ఐద్వా గత కొన్ని సంత్సరాలుగా పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. సాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో మహిళల పైన ఏదో ఒక చోట దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడపిల్లలు బయటికి వెళ్ళాలంటేనే బయపడుతున్నారని తెలిపారు. మహిళలంతా పురుషులతో సమానంగా నడిచినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. సమావేశంలో పాక లావణ్య, లక్ష్మి, సోని, సుధ, పావని, నర్సవ్వ, పోచవ్వ, కనక లక్ష్మి, సునిత, విజయ, భవాని లత, భూమిక పాల్గొన్నారు.

## కామ్రేడ్ వెంకటేశం ఆశయ సాధనకై పోరాటాలు నిర్వహించాలి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి**


వెంకటేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మల్లారెడ్డి, తదితరులు

**చేర్యాల,మార్చి 8, ప్రభాతవార్త**
కామ్రేడ్ రాళ్ళబండి వెంకటేశం ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు పోరాటాలు నిర్వహించాలని సిపియం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి తెలిపారు. శుక్రవారం కామ్రేడ్ రాళ్ళబండి వెంకటేశం తొమ్మిదొవ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లారెడ్డి మాట్లాడుతూ చేర్యాల పట్టణ మాజీ కార్యదరి పార్టీ సీనియర్ నాయకులు రాళ్ళబండి వెంకటేశం ఈ ప్రాంత పార్టీని, కార్మిక సంఘాలను ఐక్యం చేసి సుదీర్ఘ కాలంగా ప్రజా పోరాటాలు నిర్వహించి గ్రామ గ్రామాన కార్మిక సంఘాలను ఏర్పాటు చేయడంలో వెంకటేశం పాత్ర ఆమోఘమని, పార్టీలో ఎన్నో ఆటుపోట్లు వచ్చిన మనో నిబ్బరంతో పార్టీని ముందుకు నడిపించడంతో పాటు బలమైన పోరాటాలు నిర్వహించడంలో కృషి చేసిన విప్లవ కారుడని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపియం పార్టీ మండల కార్యదర్శి కొంగరి వెంకటమావో, సిసిఎం పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, బండకింది అరుణ్‌కుమార్, ముస్త్యాల ప్రభాకర్, పట్టణ కార్యదిర్శి రాళ్ళబండి నాగరాజు, బోయిని మల్లేశం, మెర్గోజు సత్యనారాయణ, ఎండి అస్గర్, రాళ్ళబండి భాస్కర్, తోడేంగల రామచంద్రం, బోంగోని భాస్కర్, ఎర్రబోసు అశోక్, రాళ్ళబండి చందు, ఇప్పకాయల శోభ, రంజిత్‌రెడ్డి, మంచాల నారాయణ, మెరుగోజు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళ ఉద్యోగులకు సత్కారం


ఎఎన్ఎం, అశా కార్యకర్తలు,అంగన్ వాడీ టీచర్లను సన్మానిస్తున్న దృశ్యం

**కోహెడ, మార్చి 8, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ మహిళ దినోత్సవం పురస్కరించుకొని ప్రజలకు నిరంతరం సేవలందించే మహిళలు ఎఎన్ఎంలు, అశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, విఓఏలు, అయాలను ఎంపిటిసి స్వరూప, మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశంల అధ్వర్యంలో శుక్రవారం శాలువాలతో ఘనంగా సత్కరించారు. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎఎన్ఎం గోవిందు మంజుల, అశా కార్యకర్తలు వెల్దండి కవిత, కొంకటి అశ్విని, పొన్నాల పుష్ప, అంగన్‌వాడీ టీచర్లు గోరిట్యాల విజయ, బొమ్మగాని తిరుమల, రాగుల రాజేశ్వరి, క్రిష్ణకుమారి, అయాలు స్వరూప, లక్ష్మి, ప్రమీల, స్వర్ణలత, వివోఏలు హేమలత,సునీత, లావణ్య పాల్గొన్నారు.

### సముద్రాలలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం: ఏఈ

**హుస్నాబాద్(కోహెడ)మార్చి8,ప్రభాతవార్త**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ( అసిస్టెంట్ ఇంజనీర్) బి మనోజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.విడుదల చేసిన ప్రకటనలో ఎల్కతుర్తి నుండి రామాయంపేట వరకు జరుగుతున్న జాతీయ రహదారి పనులలో భాగంగా సముద్రాల సాయి బాబా దేవాలయం దగ్గర ఉన్న 11కెవి లైన్ షిఫ్టింగ్ పనులు జరుగుతాయని, కావున ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున గృహ వినియోగదారులతో పాటు రైతులు సహకరించాలని కోరారు.


మల్లన్న ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న జనగామ ఎమ్మెల్యే రాజేశ్వర్‌రెడ్డి


సలేంద్రి శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


బెజ్జంకిలో పూజలు నిర్వహిస్తున్న ఎంపిపి


ఉమామహేశ్వరుని పూజలు నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి


వర్గల్‌లో శంభులింగేశ్వరునికి పూజలు చేస్తున్న భక్తులు


పందిల్లలో మాట్లాడుతున్న మాజి శాసనసభ్యులు సతీష్‌కుమార్


పార్థివేశ్వరాలయంలో శివపార్వతుల కళ్యాణం దృశ్యం


ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

**కొమురవెల్లి/బెజ్జంకి/మిర్‌దొడ్డి/నంగునూర్/సిద్దిపేట అర్బన్/చిన్నకోడూరు/తొగుట, మార్చి 8, ప్రభాతవార్త**
మహా శివరాత్రి పర్వదిన వేడుకలను ప్రజలు అత్యంత్త భక్తి శ్రద్దలతో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కొమురవెల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శివాలయాలు శివ నామ స్మరణతో దద్దరిల్లాయి. మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున్‌స్వామి దేవాలయంలో శివరాత్రి సందర్భంగా భక్తులు వేలాది సంఖ్యలో తరలి రావడంతో ఆలయం భక్త జనంతో నిండిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఇవో బాలాజీ ఆధ్వర్యంలో తగు ఏర్పాట్లు చేశారు. ఆలయంలో రుద్రాభిషేకం సేవ కార్యక్రమాలు నిర్వహించారు. జనగామ ఎమ్మెల్యే పల్లె రాజేశ్వర్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే పల్లవి ప్రశాంత్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

**సలేంద్రిలో :** చిన్నకోడూరు మండల పరిధిలోని మెట్టుపల్లి గ్రామ పంచాయతీ మదిర సలేంద్రిలోని శివాలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం చేశారు.

**నంగునూర్‌లో :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఉన్న శివాలయాలను అలంకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు శివాలయాలకు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బద్దిపడగ, ఖాతా, అక్కెనపల్లి, పాలమాకుల, రాజ్‌గోపాల్‌పేట, నంగునూర్, ముండ్రాయి, నర్మేట తదితర గ్రామాల్లో శివాలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. దీంతో ఆలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. బద్దిపడగ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తులు కోడెలు కట్టేసి మొక్కులు చెల్లించుకున్నారు.

**బెజ్జంకిలో :** బెజ్జంకి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహా శివరాత్రి సందర్భంగా మండల పరిధిలోని పలు గ్రామాల్లోని శివాలయాలు అందంగా ముస్తాబై భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల భజనలు, శివనామ స్మరణలతో హోరెత్తాయి. మండలంలోని దాచారం, తోటపల్లి, లక్ష్మీపూర్,వీరాపూర్, బేగంపేట, వడ్లూరు గ్రామాలలో శివాలయాలను పూలతో అందంగా ముస్తాబు చేసి శివరాత్రి వేడుకలు నిర్వహించారు. లక్ష్మీపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన కాశీ లింగేశ్వర స్వామి అలయాన్ని ఎంపిపి లింగాల నిర్మల దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అలయ కమిటీ సభ్యులు వారిని సత్కరించారు. అలాగే వీరాపూర్ గ్రామంలో గల శివాలయం వద్ద అలయ కమిటీ అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివరాత్రి పర్వదినం వేడుకల సందర్భంగా శివలాయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు.

**సిద్దిపేట అర్బన్ మండలంలో :** సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో మార్మోగాయి. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మిర్‌దొడ్డిలో :** శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మండలంలోని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయం నుంచే ఆలయాలకు భక్తులు తరలిరావడంతో కిటకిటలాడాయి. మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గల పురాతన హనుమాన్ దేవాలయంలో ఉన్న లింగానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మదనానంద సరస్వతి క్షేత్రంలో శివునికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మోతేలో రామలింగేశ్వరసా ఆమి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి యేటా శివరాత్రి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో రెండు రోజుల పాటు జాతర కొనసాగుతుంది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఈ జాతర మహోత్సవానికి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకుంటారు. అల్వాలోని శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు భక్తి భావం పూర్తి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఉదయం నుంచి రాత్రి లింగోద్భవ సమయం వరకు అఖండ భజనలు, భక్తుల ఉపవాస దీక్షలు, జాగరణ చేపట్టారు.

**తొగుటలో :** మండల పరిధిలోని రాంపూర్‌లోని కోటిలింగాల దేవాలయం మహా శివరాత్రి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. కోటి రుద్రాక్ష సహిత స్పటిక లింగేశ్వర స్వామికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిదేవత ప్రత్యధిదేవత సహిత నవగ్రహ అలయం వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించారు. చెరుకు బాలమ్మ బాలకృష్ణరెడ్డి కళ్యాణ్ భవన్‌లో శ్రీ భవానీ చంద్రమౌళీశ్వరుల కళ్యాణ మహోత్సవంను శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి, శ్రీశ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామిల మారగనిర్దేశనంతో అత్యంత వైభంగా జరిపించారు. కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి అశీస్సులు తీసుకున్నారు. అనంతరం పల్లకీ సేవ నిర్వహించారు. అలయ ప్రధాన అర్చకులు ప్రసాద్ అధ్వర్యంలో పూజ కార్యక్రమాలు అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉపవాసం ఉన్న భక్తులు సాయంత్రం పెద్ద సంఖ్యలో అలయానికి చేరుకొని ఉపవాస దీక్షను విరమించారు. అలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. అలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. స్పటిక లింగేశ్వర స్వామి దర్శనానికి జిల్లా నలు మూలా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

### గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో...

**గజ్వేల్ టౌన్, మార్చి 8 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయంలో, పార్థివేశ్వరాలయంలో శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరమేశ్వరుని కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, అందరిని మంచిగా చూడాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని ప్రజలందరికీ మహాశివరాత్రి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

### వర్గల్ మండలంలో..

**వర్గల్, మార్చి 8 (ప్రభాతవార్త):** వర్గల్ మండలకేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరాలయంలో మహా శివరాత్రి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంభు శంభులింగేశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, పూజలు నిర్వహించడం జరిగింది. శివరాత్రి పర్వదినంను పురస్కరించుకొని మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఉపవాసం ఉన్న భక్తులు స్వామివారి సన్నిధిలో పూజలు నిర్వహించి ఉపవాస దీక్షను విరమించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

### హుస్నాబాద్ నియోజకవర్గంలో..

**హుస్నాబాద్,మార్చి8,ప్రభాతవార్త :** మహాశివ రాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజున హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న శైవ క్షేత్రాల్లో భక్తులు కిక్కిరిసి పోయారు.ఆలయాలు అన్ని శివనామస్మరణతో మారుమోగాయి.ఈ నేపథ్యంలో హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు, మాజీ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు,కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయిన్‌పల్లి వినోద్‌కుమార్, మాజీ ఎమ్మెల్సి పధుసూదనచారిలు హుస్నాబాద్ పట్టణంలోని మరకత లింగేశ్వస్వామి ఆలయంతో పాటు పొట్లపల్లి లోని శ్రీ స్వయంభూ రాజరాజేశ్వర స్వామి వారి దేవాలయం పందిల్ల గ్రామంలో మహాలింగేశ్వర స్వామి ఆలయాలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా స్వామి వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించారు.ఆలయానికి వచ్చిన వీరికి ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్దంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,కౌన్సిలర్లు బోజు రమాదేవిరవిందర్, వాల సుప్రజనవీన్‌రావు,పొట్లపల్లి తాజా మాజీ సర్పంచ్ దేవసాని సుశీల,పందిల్ల తాజామాజీ సర్పంచ్ తోడేటి రమేష్,బిఆర్ఎస్ నాయకులు పాకాల శ్యాంసుందర్ గౌడ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### గజ్వేల్ పట్టణంలో

**గజ్వేల్, మార్చి 8 (ప్రభాతవార్త):** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గజ్వేల్ పట్టణంలో పలు దేవాలయాలు శివనామ స్మరణతో మారుమ్రోగాయి. మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రజ్ఞాపూర్‌లోని శ్రీ పార్థివేశ్వరస్వామి దేవాలయంలో ఉత్సవాలను ఆలయ ధర్మకర్త బెజుగామ విఠల్‌శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 9 గంటలకు గణపతి పూజ, పుణ్యహావచనము, సామూహిక అభిషేకాలు, మధ్యాహ్నం 2 గంటల నుండి లలిత సహస్రనామ పారాయణం, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ ఉమా పార్థివేశ్వరస్వామి వారి కళ్యాణం, రాత్రి 9 గంటల నుండి జాగరణలు, భజనలు వివిధ కార్యక్రమాలు, రాత్రి 12 గంటలకు మఠం నవీన్‌కుమార్ మహేశ్వరులచే సుంకు పూజ, భద్రకాళి పూజ ఘనంగా నిర్వహించారు. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు చేతిరెడ్డి లింగారెడ్డి, ఎలిశాల రాములు, నారాయణ, పొద్దుటూరి విశ్వనాథం, కుర్రె సాయిరెడ్డి, సూర ఆంజనేయులు, పొద్దుటూరి భాస్కర్, తుమ్మ శ్రీనివాస్, అమరాది రమేష్, తుమ్మ నర్సింలు, వాసుదేవరెడ్డి, నాగభూషణం, మామిడి నర్సాగౌడ్, అమరాది ప్రభాకర్, గోపిశెట్టి అశోక్‌కుమార్, టెంట్ నర్సింలు, ఎల్ల శ్రీనివాస్, కుర్రె మహేందర్‌రెడ్డి, మామిడి సురేష్, ఎల్ల వెంకటేశం, ముత్యాలు, చంద రమేష్, అరవిందచారి, గోపిశెట్టి రవి, పొద్దుటూరి నరేందర్‌తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణోత్సవంలో పాల్గొన్న వంటేరు

ప్రజ్ఞాపూర్‌లోని పార్థివేశ్వరాలయంలో శివరాత్రి మహోత్సవం సందర్భంగా మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి కళ్యాణోత్సవంలో పాల్గొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, స్థానిక కౌన్సిలర్లు మర్కంటి వరలక్ష్మి కనకయ్య, అత్తెల్లి శ్రీనివాస్, నాగరాజు, కొనమైన కన్నాయాదవ్, కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

### శివాలయంలో నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వరాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, శ్రావణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

### కొండపాక మండలంలో..

**కొండపాక, మార్చి 8, ప్రభాతవార్త :** మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం మర్పడ్గ సంతాన మల్లికార్జున స్వామి దేవాలయంలో మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. అలయ ప్రధానర్చకులు హరినాథ్ శర్మ శాలువాతో ఘనంగా సన్మానించారు. టీఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్, నాయకులు ఎమ్మల రాజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కనకయ్య, జిర్ర రాజు, దున్న సాయిలు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

### అష్టాదశ శక్తి పీఠ సహిత ఉమామహేశ్వరాలయంలో

అష్టాదశ శక్తి పీఠ సహిత ఉమామహేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం 9.50 నిమిషాలకు అభిషేకము, ప్రత్యేకలంకరణగా రామలింగేశ్వరునికి వెండి భరణము, వెండి శంకు, లింగమునకు వెండి భస్మ రేఖలు గట్టు అమర్నాథ్ పద్మవతి దంపతులు సమర్పించారు. వీరి కుమారుడు కీర్తి శేఘులు గట్టు రాజేశం, కీర్తి శేషులు గట్టు శకుంతల సంకల్పంతో నిర్మించిన దేవాలయం, గుడి చైర్మన్ డాక్టర్ కె.వి రమణాచారి పర్యవేక్షణలో శివరాత్రి సందర్భంగా ప్రత్యే క అలంకరణరాత్రి 7.00 గంటలకు శివ కళ్యాణం నిర్వహించారు

### దుద్దెడ శంభు దేవాలయంలో

కొండపాక మండల పరిధిలోని దుద్దెడ శంభు దేవాలయంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాత్రి 7.00 గంటల నుండి శంభు దేవాలయం ప్రాంగణంలో ద్విసహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలోని శివాలయంలో ఉమామహేశ్వర దేవాలయంలో ఉమామహేశ్వర స్వామికి పూజ కార్యక్రమాలు నిర్వహిచి, రాత్రి 9.00 గంటల నుండి అఖండనామ భజన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు లింగోద్భం సమయంలో పూజలు నిర్వహించడం జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు.

## గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎంతో కృషి చేసింది

**-మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎన్నో మంచి కార్యక్రమాలను చేపట్టిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ భవన్‌లో శుక్రవారం సిద్దిపేట అర్బన్, నంగునూర్ మండలలో శిక్షణ పొందిన మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఒక సమాజ వికాసానికి నిజమైన కొలమానం..అ సమాజంలోని మహిళల అభివృద్ధియేనని తెలిపారు. సిద్దిపేట నియోజకవర్గంలోని మహిళలు అర్థికంగా ఎదగాలి మీ స్వంత కాళ్ల మీద మీరు నిలబడాలన్నదే నా తపన అన్నారు. ఎన్నికలు ఉన్న లేకున్నా మీ కుటుంబ సభ్యునిగా మీ కోసం పని చేస్తున్నానని తెలిపారు. సిద్దిపేట అదర్శంగా ఉండాలన్నదే నా అలోచన అన్నారు. రాష్ట్రంలో నీళ్ళు లేక బోర్లు ఎండిపోతున్నాయని అవేదన వ్యక్తం చేశారు.

**కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్..59 జీవో పట్టాల పంపిణీ**
కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి కింద రూ.లక్షతో పాటు తులం బంగారం ఇస్తాని అమలు చేయడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులతో పాటె 59 జీవో పట్టాల పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయాలతో పాటు తులం బంగారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే చిన్నకోడూరు మండల పరిషత్ కార్యాలయంలో 500 మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.మహిళ దినోత్సవం సందర్భంగా మహిళలందరికి కుట్టు మిషన్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అయా కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మాణిక్యరెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, మారెడ్డి రవీందర్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి, కడవెర్గు రాజనర్సు పాల్గొన్నారు.


59 జీవో పట్టాలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

## మహిళా సాధికారతతోనే సమాజాభివృద్ధి: ఎంపిపి

**ఘట్‌కేసర్, మార్చి 8, ప్రభాతవార్త:**
మహిళలు, ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించాలంటే విద్య కీలకమని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎంపిడిఓ గీతారెడ్డితో పాటు సిబ్బందిని ఎంపిపి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో మహిళలంతా చట్టాలు, నేరాలపై అవగాహన కల్గిఉండా లని, ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే గుర్తింపు లభిస్తుందన్నారు. మహిళా లోకం శక్తికి ప్రతీకగా సాధికారత దిశగా నడిపించడం కోసం నిర్వహించే పండుగనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని ఆయన పేర్కొన్నారు. అనేక మంది మహిళలు పలు రంగాల్లో విశేషమైన ప్రగతి సాధించి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, కొర్రెముల గ్రామ కార్యదర్శి కవితయాదవ్, కీసరగుట్ట మాజీ డైరక్టర్ తరిణె మహేంద్రాచారీ, సిబ్బంది సబిత, ఉమ, సత్యవతి, అర్పిత, అంజలి, లక్ష్మమ్మ, రాములమ్మ, సీనియర్ సహయకులు కుమార్, దినేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులకు భూమిపూజ

**పిరమిడ్ ట్రస్టు ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, జడ్పీటిసి దశరథ్‌నాయక్**

**కడ్తాల్,మార్చి 08 ప్రభాతవార్త :**
మహా శివరాత్రి మహిళల దినోత్సవం సందర్భంగా మండలంలోని మహేశ్వరం మహాధ్యాన పిరమిడ్‌లో పత్రీజీ శక్తిస్థల్ నిర్మాణ పనులను ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డితో కలిసి గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ధ్యానానికి మారుపేరు ప్రతీజీ అని ఈరోజు ఆయన మన మధ్యన లేకపోవడం బాధా కరమని అన్నారు. కానీ ధ్యానం ఉన్నంత వరకు పత్రీజీ మనతోనే ఉంటారని సూచించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ వెంకటేష్, ట్రస్టు సభ్యులు పత్రీజీ కూతురు పారిమిత సాంబశివరావు, దామోదర్‌రెడ్డి, శ్రీరామ్ గోపాల్, చంద్రశేఖర్, రాంబాబు, నీరజారెడ్డి, లక్ష్మి, మాధవి, రమేష్ నాయక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత కోసం చట్టం తీసుకురావాలి

**-బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ రవిందర్‌గౌడ్**


మాట్లాడుతున్న రవిందర్‌గౌడ్

**హుస్నాబాద్, మార్చి8, ప్రభాతవార్త**
కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల భద్రత కోసం ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని బిసిస సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వినర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హుస్నాబాద్‌లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో,రాష్ట్రంలో అనేక చోట మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని,గాంధీ చెప్పినట్లు మహిళలు అర్థరాత్రి సైతం నిర్భయంగా బయట తిరగినప్పుడే అసలైన స్వతంత్ర్యం వచ్చినట్టన్నారు.దేశానికి స్వతంత్ర్యం వచ్చి 75ఏండ్లు పూర్తయినా మహిళలకు మాత్రం ఇంకా స్వతంత్ర్యం రాలేదన్నారు.మహిళలకు రక్షణ చట్టాలు తెచ్చి వారిపై అత్యాచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకున్నప్పుడే వారికి అసలైన స్వతంత్ర్యం వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు శంకర్,వేల్పుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**బెజ్జంకి, మార్చి 8, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో గల మోయతుమ్మెద వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ నంబరు టిఎస్36బి0295 గల ట్రాక్టర్‌ను ఎస్ఐ క్రిష్టారెడ్డి సిబ్బందితో కలిసి పట్టుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాగు పరిసరాల నుంచి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినా నిల్వ చేసిన చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

## భక్తులతో కిటకిటలాడిన శ్రీకేతకి సంగమేశ్వర ఆలయం

**ఝరాసంగం, మార్చి 8, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయం శుక్రవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి సంగారెడ్డి జిల్లాతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పిల్లలతో కలసి ఆలయానికి శివనామస్మరణ చేస్తూ చేరుకుని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి అనంతరం అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి ఎంపి బిబిపాటల్ చేరుకోగా అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా పార్టీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దైవదర్శనానికి ఇబ్బందులు కలగకుండా ఈఓ శశిధర్ పోలీసులు, ఎన్‌సిసి విద్యార్థులతో తగు ఏర్పాట్లు చేశారు.

## హద్నూర్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం



హద్నూర్‌లో సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నేత షకీల్

**న్యాల్‌కల్, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని హద్నూర్ గ్రామంలో శుక్రవారం సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. 5 లక్షల ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధులతో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు మీర్ రజియోద్దీన్ శకీల్, కిరణ్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ డప్పూర్ మాణిక్‌రెడ్డి, పాదొడ్డి మల్లన్న, సామల రాచన్న, చాకలి మల్లన్న, చాకలి నరేష్‌లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో పయనించడం తధ్యమని వారు పేర్కొన్నారు.

## ముప్పారంలో ఘనంగా మహిళా దినోత్సవం



యుపిఎస్ హెచ్‌ఎం గౌతమిని సన్మానిస్తున్న మహిళలు

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** మండలంలోని ముప్పారం గ్రామంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని అంగన్‌వాడి కేంద్రంలో టీచర్ రమాదేవి ఆధ్వర్యంలో విద్యార్థుల మదర్స్ కమిటీ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ముప్పారం యుపిఎస్ ప్రధానోపాధ్యాయురాలు గౌతమిని అంగన్‌వాడీ టీచర్, మదర్స్ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందని ప్రధానోపాధ్యాయురాలు గౌతమి గుర్తు చేశారు. కార్యక్రమంలో మదర్స్ కమిటి సభ్యులు చంద్రమ్మ, దుర్గమ్మ, సవిత, ఆగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి

**సిసిఎంబి శాస్త్రవేత్త డాక్టర్ విష్ణుప్రియ**



విద్యార్థులతో సీసీఎంబీ శాస్త్రవేత్త డాక్టర్ విష్ణుప్రియ

**పటాన్‌చెరు, మార్చి 8,ప్రభాతవార్త:** సమాజహితంకోరి చేసే ఏ పనినైన, మరొకరి సాయంకోసం ఎదురుచూడకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి విజయం సాధించాలని సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఆర్ విష్ణుప్రియ సూచించారు. గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరబాద్‌లోని మహిళా విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉమెన్ లీడర్స్ ఫోరమ్ ఈ-క్లబ్, జీ-స్టూడియో, స్టూడెంట్ లైఫ్ సంయుక్త సౌజన్యంతో నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ విష్ణుప్రియ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వరికి 1998లో వచ్చిన తెగులును అధిగమించి, అధిక దిగుబడి, పోషక విలువలతోకూడిన వంగడాన్ని రూపొందించడంతో ఎదురైన కష్టనష్టాలను వివరించారు. ఆత్మవిశ్వాసం, ప్రాముఖ్యత, సవాళ్లను అధిగమించడంలో నిరంతర అభ్యాసం, ఆవశ్యకతను ఆమె నొక్కిచెప్పారు. అనంతరం గాత్రం, అభినయాలతోపాటు గ్రామీణ భారతంలో మహిళా కార్మికులపై నివేదిక సమర్పణలో విద్యార్థినులు తమ ప్రతిభా పాఠవాలను ప్రదర్శించారు. వెంచర్ డెవలప్‌మెంట్ ఎస్‌వీసీ యామిని, తమ కంపెనిలో ఓ ఉద్యోగి నియామకంలో మహిళకా, లేదా పురుషుడికి ప్రాధాన్యం ఇవ్వాలా అన్న అంశంలో ఎదుర్కొన్న సంకటాన్ని ఈ సందర్భంగా వివరించారు. ఈఈసీఈ విభాగధిపతి ప్రొ. మాధవి అధ్యక్షతన జరిగన ఈ కార్యక్రమం మహిళా విభాగం సమన్వయ కార్యకర్త డాక్టర్ ఎన్.ప్రసన్నలక్ష్మీ వందన సమర్పణతో ముగిసింది. గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్‌ఆర్ వర్మ పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు

**చిన్నశంకరంపేట, మార్చి 8, ప్రభాతవార్త:** మహా శివరాత్రి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా ప్రారంభమయ్యాయి. సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన శైవ క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో పరమ శివుడిని కొలుస్తూ రుద్రాభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలను భక్తులు నిర్వహించారు. అలాగే మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని శ్రీ సోమేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు, గణపతి, నాగుపూజ, రుద్రాభిషేకం, అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలు చేపట్టగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే రుద్రారంలోని సంగమేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో గణపతి పూజ, దీపారాధన, రుద్రాభిషేకం, వంటి కార్యక్రమాలు నిర్వహించారు.



శ్రీసోమేశ్వరాలయంవద్ద కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులు



అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు(ఇన్‌సెట్‌లో దుర్గాభవాని మాత)



భవానిమాతకు పట్టువస్త్రాలు తీసుకెళుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు దంపతులు

# శివనామ స్మరణతో మార్మోగిన ఏడుపాయల

◆ వనదుర్గ భవాని మాతకు పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు ◆ ఉపవాస దీక్షలతో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

**పాపన్నపేట, మార్చి 8 ప్రభాతవార్త :**
ఏడుపాయల గుట్టలు వనదుర్గమ్మ, ఓం నమః శివాయ నామస్మరణతో మార్మోగాయి. మహాశివ రాత్రిని పురస్కరిచుకుని శుక్రవారం సప్త పాయలుగా ప్రవహించే మంజీరా నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి ఉపవాస దీక్షలతో అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు దంపతులు, కలెక్టర్ దంపతులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం నుంచి ఆలయానికి భక్తుల రాక పెరుగుతూ వచ్చింది. పోతంశెట్టిపల్లి నుంచి వచ్చిన భక్తులు రెండవ బ్రిడ్జి వద్ద వాహనాలను నిలుపుకుని(పార్కింగ్‌లో) 1 కిలో మీటరు నడుచుకుంటూ ఆలయానికి చేరుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మహారాష్ట్ర, కర్ణాటక, జహీరాబాద్, నారాయనఖేడ్ తదితర ప్రాంతాల వారు నాగ్సాన్‌పల్లి వైపు గల ఏడుపాయల కమాన్‌మీదుగా ఆలయానికి చురుకున్నారు. నాగ్సాన్‌పల్లి నుంచి వచ్చే భక్తులు వాహనాలను చలెలకుంట వద్ద పోలీసులు నిలిపేయడంతో ఆలయానికి చేరుకునేందుకు భక్తులు కొంత మేర ఇబ్బందులు పొడాల్సి వచ్చింది.

**బోసి పోయిన ఘనపురం ఆనకట్ట...**

ఆలయానికి చేరుకోవడానికి 1 కిలో మీటరు నడవాల్సి రావడంతో వృద్ధులు, చిన్నపిల్లలు ఇబ్బందులకు గురికావాల్సి వచ్చింది. జాతర ఉత్సవాలు జరిగే మూడురోజులపాటు బట్టలు, వంట సామాగ్రి తీసుకుని ప్రయాసపడుతూ ఆలయానికివచ్చిన భక్తులకు ధర్మసత్రాలు అందుబాటులో లేకపోవడంతో ఆలయ పరిసరాల్లో టెంట్లు, డేరాలు వేసుకుని బసచేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

**పూర్ణకుంభంతో స్వాగతం...**

ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు దంపతులను, కలెక్టర్ దంపతులను ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్ బాలగౌడ్, ఇఓ మోహన్‌రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించాక కమిటీ బాధ్యులు ఎమ్మెల్యే దంతపులను ఘనంగా సత్కరించారు.

**వనదుర్గమ్మకు దర్శించుకున్న ప్రముఖులు...**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏడుపాయల్లో కొలువున్న వనదుర్గా భవానిమాతను శుక్రవారం ప్రముఖులు దర్శించుకున్నారు. ఆలయానికి ఎమ్మెల్యే రోహిత్‌రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, జిల్లా కలెక్టర్ దంతపులు ఆలయానికి చేరుకోగా ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ కమిటీ చైర్మన్, ఇఓ మోహన్‌రెడ్డిలు పూర్ణ కుంభంతో స్వాగతం పలకగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నామన్నారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, నాయకులు శెట్టి శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి, ఎంపిటిసి ఆకుల శ్రీనివాస్, రాము గౌడ్, భరత్‌గౌడ్, నర్సింలు, ఇంద్రసేనరెడ్డి, సతీష్, సంగమేశ్వర్, డైరెక్టర్లు తదితరులు ఉన్నారు.



పూజలు నిర్వహించిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్

## మహేశ్వరుడి కృపతో ప్రజలు ఆనందంగా ఉండాలి

**కాంగ్రెస్ రాష్ట్ర నేత నీలం మధుముదిరాజ్**

**పటాన్‌చెరు, మార్చి 8,ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నీలం మధుముదిరాజ్ సంగారెడ్డి జిల్లా వైకుంఠపురంలోని శివాలయంలో శివుడిని దర్శించుకొని అభిషేకం, అర్చనలు, పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మహాశివరాత్రి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకోవాలని, ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశారు. పరమేశ్వరుడి కృపతో రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని కొరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ నాయకులు ఎన్‌ఎంఆర్ యవసేన సభ్యులు తదితరులున్నారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా యాదగిరి

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడిగా గడిపెద్దాపూర్ గ్రామానికి చెందిన గౌరగళ్ల యాదగిరిని నియమించినట్లు ఆ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు నియామక ఉత్తర్వులను యాదగిరికి అందచేసినట్లు ఆయన పేర్కొన్నారు. మండల అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, జిలాన ఉపాధ్యక్షులు ఆర్ ప్రభాకర్ గౌడ్, మండల నాయకులు కాల రాములకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానన్నారు.

## మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్**



మహిళలను శాలువాలతో సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

**నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ అన్నారు. శుక్రవారం నర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా అశోక్‌గౌడ్ మాట్లాడుతూ ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు అన్నిరంగాల్లో పురుషులకు ధీటుగా అభ్యున్నతిని చాటుకుంటు మున్నుందు మహిళా శక్తిగా ఎదగాలన్నారు. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిఫల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మహిళా పారిశుధ్య కార్మికులకు, ఐకెపి మహిళలకు, అంగన్‌వాడి టీచర్లకు, మెప్మా సిబ్బందికి శాలూవాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంబళ్ళ రాంచందర్, మేనేజర్ మధుసూదన్, జూనియర్ అసిస్టెంట్ నాగేశ్, సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

## మల్లిఖార్జుస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండగ సందర్భంగా నర్సాపూర్ మండలం గొల్లపల్లి గ్రామంలో శ్రీకేతకీ బ్రమరాంబిక సహిత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస రాధామల్లేష్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలనిన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు వాల్దాస్‌రాధామల్లేష్‌గౌడ్ దంపతులు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



మల్లిఖార్జు స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ దంపతులు



భక్తులకు దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి

## భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

**కొల్చారం, మార్చి8 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవాలయాలు భక్తులతో కిటకిటలాయి. కొల్చారం శివాలయంలో ఉదయం నుండి శివలింగానికి అభిషేకం నిర్వహించి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కొల్చారం మండల వ్యాప్తంగా మహా శివరాత్రి పురస్కరించుకొని దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొల్చారంలోని శివాలయంలో, రంగంపేట, సంగాయిపేట శివాలయాల్లో, శ్రీ సంగమేశ్వర దేవాలయాల్లో విద్యుత్ దీపాలు, పచ్చని తోరణాలతో అందంగా ముస్తాబు చేశారు. కొల్చారంలోని వీరభద్ర దేవాలయం, రంగంపేటలోని శ్రీ సంగమేశ్వర ఆలయంలో శివలింగానికి ఉదయం నుండి పంతులు మురళి పంతులు, శ్రీకాంత్ శర్మల ఆధ్వర్యంలో భక్తులు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పంతులు శ్రీకాంత్ శర్మ, మురళీ పంతులు మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఆలయంలో శివలింగానికి భక్తులు అభిషేకం నిర్వహించడం జరిగిందని, అలాగే శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శివాలయాల్లో భక్తులు పూజలు



భక్త మార్కండేయ ఆలయంల శివుడికి పూజలు చేస్తున్న భక్తులు

**అల్లాదుర్గం, మార్చి 8, ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు గడిపెద్దాపూర్, ముస్లాపూర్, చిల్వర్, మాందాపూర్, చేవెళ్ల, బైరాన్‌దిబ్బ తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని భక్తులు అభిషేక ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి ఆలయాల్లో భక్తులు తమ పిల్లాపాపలతో చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం వేళలో ఆలయాల్లో మరో మారు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉపవాస దీక్షలకు విరామం పలికారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు




మాట్లాడుతున్న విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు

**నర్సాపూర్, మార్చి 8, ప్రభాతవార్త:** నర్సాపూర్‌సమీపంలోని బివిఆర్‌ఐటి కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విష్ణు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు పాల్గొని ప్రసంగించారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుంటున్నారని ఆయన గుర్తుచేశారు. విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ అధ్వర్యంలో మహిళల కోసం రెండు కళాశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. తమ కళాశాలల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, కెమికల్, బయోమెడికల్, పార్మాసిటికల్, వంటి కోర్సులు ఉన్నాయన్నారు. 110 ఎకరాల విస్తీర్ణంలో తమ కళాశాల క్యాంపస్ ఉండగా గో కార్ట్ ట్రాక్ ఆల్‌రిప్రాన్ వాహనాలకు ట్రాక్ నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆటోమోబైల్ పరిశ్రమలోఅత్యంత నిష్ణాతులైన మహిళలు పాల్గొన్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ రెనాల్డ్ నిస్సాన్ టెక్ మాట్లాడుతూ న్యాయం, గౌరవం, సమానత్వం సహకారం ప్రశంసా కలిగిన మహిళలను గౌరవించాలని మహిళలను తక్కువగా చూడవద్దరు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ లక్ష్మిప్రసాద్, ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డైరక్టర్ అఫ్ ఇండస్ట్రీస్ రిలేసన్స్ సతీస్‌చంద్ర పరుచూరి, డాక్టర్ కెవి రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మనోనీత్ సింగ్, డిజిఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, అశోక్‌రెడ్డి, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.



స్వయంభు లింగానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు

## కొప్పోల్ ఆలయ అభివృద్ధికి కృషి

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, మార్చి 8 ప్రభాతవార్త:** కొప్పోల్ ఉమాసంగమేశ్వర ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు. మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో స్వయంభు లింగంగా వెలసిన శివలింగానికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. కొప్పోల్ దేవాలయానికి బీటీ రోడ్డు మంజూరైందని త్వరలో పనులు పూర్తిచేస్తామన్నారు. అనంతరం కొప్పోల్ ఆలయంలో ఏర్పాటుచేసిన హెల్త్, పోలీస్, రెవెన్యూ క్యాంపులను పరిశీలించి జాతర ఉత్సవాలు ముగిసే వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులకు ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పద్మబాపిరాజు, రాజశేఖర్‌రెడ్డి, శంకరయ్య, పరమేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయిని మధు, నాయకులు నారాగౌడ్, సంగమేశ్వర్, ఆర్‌ఎన్ సంతోష్ తదితరులు ఉన్నారు.

## శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్, మున్సిపల్ చైర్మన్ టీపీఆర్



మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలోపాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**అమీన్‌పూర్, మార్చి8 ప్రభాతవార్త:** మహా శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ పాండుంగారెడ్డి దంపతులు, వైస్ చైర్మన్ నరసింహాగౌడ్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీసభ్యులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రసిద్ధ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బీరంగూడ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామన్నారు. శివరాత్రి సందర్భంగా భారీ సంఖ్యలో హాజరవుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌యాదవ్, పాలకమండలి సభ్యులు, ఆదర్శ్‌రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## హరహర మహాదేవ.. శంభో శంకర...

**అమీన్‌పూర్, మార్చి8 ప్రభాతవార్త:** హరహర మహాదేవ.. శంభో శంకర అంటూ మహా శివరాత్రి సందర్భంగా శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం మారుమ్రోగింది. బీరంగూడగుట్టపై శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మహా శివరాత్రి పురస్కరించుకొని వివిధ ప్రాంతాల నుంచి ఉదయం రెండు గంటల నుంచే వేలాది మంది భక్తులు క్యూలన్‌లో వేచి ఉండటంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణమంతా శివనామస్మరణతో మార్మోగింది. శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉదయం మహాన్యాస ఏకాదశ రుద్రాభిషేకం, ధర్మ దర్శనం, మహామంటపంలో ప్రత్యేక అభిషేకం సాయంత్రం వరకు నిర్వహించారు. సాయంత్రం ఏడు గంటల నుండి నవగ్రహ పూజ, హనుమత్ పూజ, అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, కుంకుమార్చన, హారతి తదితర కార్యక్రమాలను అర్చకులు నిర్వహించారు. రాత్రి 11.45 గంటలకు అగ్నిగుండాలు నిర్వహించడంతో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. గుట్టపైకి వచ్చిన లక్షలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, మార్చి 8,ప్రభాతవార్త:** అనుమానాస్పదస్థితిలో గుర్తు తెలియని వ్యక్తి ఆసుపత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందినట్లు చిన్నశంకరంపేట ఎస్‌ఐ నారాయణగౌడ్ శుక్రవారం తెలిపారు. ఫిబ్రవరి 29న మండల పరిధి కొయ్యమర్రి తండా శివారులోని అటవీ ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తి చెట్టుపైనుండి కిందపడి తీవ్ర గాయాలతో తండా వాసులకు కనిపించగా వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందాడని, ఆ వ్యక్తి వద్ద ఎలాంటి ఆధారాలు లేవని, సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని ఎస్‌ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, మార్చి 8, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని అల్గోల్ చౌరస్తా మహిఫిల్ హోటల్ పక్కలోగల కల్వర్టువద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని శుక్రవారం పోలీసులు కనుగొన్నారు. ఎస్‌ఐ లక్ష్మారెడ్డి కథనం ప్రకారం... కల్వర్టు కింద ఓ వ్యక్తి మృతదేహం(35-40) ఉన్నట్లు తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా శవం బోల్తాపడి ఉందని, కల్వర్టుపై చెప్పులు ఉన్నాయన్నారు. మృతుడి శరీరంపై ఎలాంటి గాయాలు లేవని, నడుముకు రెండు వరసల మొలతాడు ఉందన్నారు. ఎర్రని రంగు గల ఫుల్ షర్టు, దానిపై చిన్న చిన్న తెల్లని పువ్వుల డిజైన్ ఉందన్నారు. గోదుమ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడన్నారు. నల్లని కొద్దిగా పెరిగి గడ్డం ఉందన్నారు. మృతుడిని గుర్తిస్తే జహీరాబాద్ టౌన్ ఎస్‌హెచ్‌ఓ 8712656763, 8712656731లకు సమాచారం అందించాలని ఎస్‌ఐ లక్ష్మారెడ్డి వివరించారు.